www.aksharadarbar.com
శనివారం 11, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :84 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

టిప్పర్ ఢీకొని ఇద్దరు మృతి

- మరో నలుగురికి తీవ్ర గాయాలు
- మంజూర్ నగర్ వద్ద ఘటన

03

హామీలు విస్మరించిన కాంగ్రెస్

- హస్తం పార్టీకి ఓటమి తప్పదు
- కడియం ఎమ్మెల్యే కాకముందే కాంట్రాక్టర్ ను
- చివరి రోజు స్వగ్రామంలో ప్రచార కార్యక్రమంలో ఆరూరి

04

హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడం లేదని వరంగల్ పార్లమెంటు స్థానం బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ఆరోపించారు. లోకసభ ఎన్నికల్లో హస్తం పార్టీకి ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. ప్రచారంలో చివరి రోజైన శనివారం తన స్వగ్రామం జనగామ జిల్లా జఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో రమేశ్ ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఆరూరికి ఘన స్వాగతం పలికారు. పార్టీలకు అతీతంగా అండగా ఉంటామని గ్రామస్తులు రమేశ్ కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీపై విమర్శలు చేయడమంటే సూర్యుని మీద ఉమ్మి వేసినట్లేనని ఎద్దేవా చేశారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లే దమ్ములేక.. బీజేపీ రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని దుర్మార్గపు ప్రచారాన్ని కాంగ్రెస్ చేసిందని ధ్వజమెత్తారు. అమలుకు వీలుకాని హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, 66 హామీలు 420 పనులు చేస్తామని చెప్పి ఒక ఫ్రీ బస్సు తప్ప ఏమీ ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

– అక్షర దర్బార్, స్టేషన్ ఘనపూర్

మాటలు కట్టేసి.. మూటలు విప్పారు..

మూగబోయిన మైకులు

02

- బైక్ ర్యాలీలతో ప్రచారానికి తెర
- మూలనపడ్డ ప్రచార రథాలు, సామగ్రి
- ప్రలోభాలపై ప్రధాన పార్టీల దృష్టి
- డబ్బు పంపిణీలో పార్టీల శ్రేణులు..!
- ఒక్కొక్కరికి రూ. 200-300 వరకు పంపిణీ.?
- మూతపడ్డ మద్యం దుకాణాలు
- రాష్ట్రంలో 144సెక్షన్ అమలు
- ఓటింగ్ పై దృష్టి సారించిన పార్టీలు

మైకుల శబ్దాలు మూగబోయాయి. తమ పని పూర్తి చేసుకొన్న ప్రచార రథాలు సేదతీరుతున్నాయి. గల్లీల్లో, గ్రామాల్లో వివిధ పార్టీల కార్యకర్తలతో కోలాహలంగా లేకపోవడంతో నిశబ్ధ వాతావరణం నెలకొంది. పోలింగ్ కు కొన్ని గంటలే ఉండటంతో అభ్యర్థులు నేరుగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కసరత్తు మొదలు పెట్టారు. వివిధ సంఘాలకు ఏదో రూపేనా లబ్ధిచేకూర్చడం, డబ్బులు, మద్యం పంపిణీ చేయడానికి అభ్యర్థులు వ్యూహాత్మకంగా ఎవరికి చిక్కకుండా ముందుకెళ్తున్నారు. ప్రధాన పార్టీలు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఓ ప్రధాన జాతీయ పార్టీ వరంగల్ పార్లమెంటులోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు రూ.5కోట్ల చొప్పున ఏడు ఆసెంబ్లీ సెగ్మెంట్ లకు చేరవేసినట్లు విశ్వసనీయ సమాచారం. రూ. 5కోట్లతో ఒక్కో ఓటరుకు రూ.200 నుంచి రూ.300 ఇచ్చేందుకు చురుకైన కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించినట్లు రాజకీయ వర్గాల సమాచారం. ఇప్పటికే ప్రచారానికి పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన పార్టీలు తాజాగా ఓటర్లను ప్రభావితం చేయడానికి అవిశ్రాంతంగా కష్టపడుతున్నారు. పోలింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజెంట్ల ఏర్పాటుపై పార్టీలు దృష్టి సారించాయి.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

పోలింగ్ కు సర్వం సిద్ధం

- సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషేధం
- స్థానికేతరులు పార్లమెంటు నియోజకవర్గాన్ని వదిలివెళ్లాలి

04

పోలింగ్ నిర్వహించడానికి ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశామని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ఎన్నికల ప్రక్రియ వివిధ శాఖల ఉద్యోగులు కొనసాగిస్తున్నారు. ఎన్నికల్లో అత్యంత ప్రధాన ఘట్టమైన పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. శనివారం సాయంత్రం ప్రచారానికి తెరపడిందని ఆమె పేర్కొన్నారు. కలెక్టరేట్ లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రావీణ్య మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వివరించారు. ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేసినట్లు తెలిపారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

- ఓటరు స్లిప్పులపై అభ్యర్థుల ఫొటోలు ఉండొద్దు
- 144 సెక్షన్ అమలు
- ముందురోజే పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ప్రలోభాలు షురూ..!

- మూగబోయిన మైకులు
- బైక్ ర్యాలీలతో ప్రచారానికి తెర
- మూలనపడ్డ ప్రచార రథాలు, సామగ్రి
- ప్రలోభాలపై ప్రధాన పార్టీల దృష్టి
- డబ్బు పంపిణీలో పార్టీల శ్రేణులు..!
- ఒక్కొక్కరికి రూ. 200-300 వరకు పంపిణీ.?
- మూతపడ్డ మద్యం దుకాణాలు
- రాష్ట్రంలో 144సెక్షన్ అమలు
- ఓటింగ్ పై దృష్టి సారించిన పార్టీలు

ముగిసిన లోకసభ ఎన్నికల ప్రచారం..

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి :

మైకుల శబ్దాలు మూగబోయాయి. తమ పని పూర్తి చేసుకొన్న ప్రచార రథాలు సేదతీరుతున్నాయి. గల్లీల్లో, గ్రామాల్లో వివిధ పార్టీల కార్యకర్తలతో కోలాహలంగా లేక పోవడంతో నిశబ్ద వాతావరణం నెలకొంది. పోలింగ్ కు కొన్ని గంటలే ఉండటంతో అభ్యర్థులు నేరుగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కసరత్తు మొదలు పెట్టారు. వివిధ సంఘాలకు ఏదో రూపేణా లబ్ధిచేకూర్చడం, డబ్బులు, మద్యం పంపిణీ చేయడానికి అభ్యర్థులు వ్యూహాత్మకంగా ఎవరికి చిక్కకుండా ముందుకెళ్తున్నారు. ప్రధాన పార్టీలు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఓ ప్రధాన జాతీయ పార్టీ వరంగల్ పార్లమెంటులోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు రూ.5కోట్ల చొప్పున ఏడు ఆసెంబ్లీ సెగ్మెంట్ లకు చేరవేసినట్లు విశ్వసనీయ సమాచారం. రూ. 5కోట్లతో ఒక్కో ఓటరుకు రూ.200 నుంచి రూ.300 ఇచ్చేందుకు చురుకైన కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించినట్లు రాజకీయ వర్గాల సమాచారం. ఇప్పటికే ప్రచారానికి పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన పార్టీలు తాజాగా ఓటర్లను ప్రభావితం చేయడానికి అవిశ్రాంతంగా కష్టపడుతున్నారు. పోలింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజెంట్ల ఏర్పాటు పై పార్టీలు దృష్టి సారించాయి.

లోకసభ బరిలో రాష్ట్ర వ్యాప్తంగా 525 మంది బరిలో ఉన్నారు. ఇందులో వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి 42 మంది పోటీలో ఉన్నారు. గత నెల 18 నుంచి 25వరకు నామినేషన్ల స్వీకరణ జరిగింది. మొత్తం 893 మంది నామినేషన్ వేయగా స్క్రూటీని అనంతరం 625 నామినేషన్లను అధికారులు ఆమోదించారు. ఇందులో 100మంది నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో బరిలో నిలిచే వారి సంఖ్య 525కు చేరింది. ఇందులో 51మంది మహిళలు ఉన్నారు. వరంగల్ పార్లమెంటు స్థానానికి 58 మంది వేయగా పది నామినేషన్లు తిరస్కరించారు. మరో ఆరుగురు విత్ డ్రా చేసుకోవడంతో 42మంది పోటీ చేస్తున్నారు. అత్యధికంగా సికింద్రబాద్ పార్లమెంటు స్థానం నుంచి 45మంది బరిలో ఉన్నారు. ఆ తర్వాత స్థానాల్లో మెదక్ లో 44, చేవెళ్లలో 43మంది, వరంగల్, పెద్దపల్లి లో 42మంది చొప్పున పోటీ చేస్తున్నారు. అదిలాబాద్ లో అత్యల్పంగా 12 మంది మాత్రమే రంగంలో ఉన్నారు.

ఖుసలు కొడుతున్న కట్టలు

ప్రధాన రాజకీయ పార్టీలు డబ్బు పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాయి. వరంగల్ పార్లమెంటు నియోకవర్గంలోని ఏడు ఆసెంబ్లీ సెగ్మెంట్లలో నేరుగా ఓటర్లకు డబ్బులు అందించే విషయంపై నమ్మకమైన కార్యకర్తలతో ఆయా పార్టీల పెద్దలు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా డబ్బులు అదిష్టానం నుంచి చేరినట్లు విశ్వసనీయ సమాచారం. వచ్చిన డబ్బును వివిధ పార్టీల నియోజకవర్గ బాధ్యులు మండలాల వారీగా, గ్రామాల వారీగా, నగరంలో డివిజన్ల వారీగా ప్రత్యేక బృందాలకు బాధ్యతలు అప్పగించి, వారి ద్వారా నేరుగా ఓటర్లకు డబ్బులు అందించే ప్రయత్నం మొదలుపెట్టినట్లు సమాచారం. ఒక్కో ఓటరుకు రూ.200–300 ఇచ్చేందుకు సిద్దమైనట్లు తెలిసింది. ఇప్పటికే ఒక రాజకీయ డబ్బులు ఆసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నగదు పంపిణీ జరిగిందని సమాచారం. ఒక్కో సెగ్మెంట్ కు రూ.5కోట్లు పార్టీ చేరవేసినట్లు తెలుస్తోంది. మరో రాజకీయ పార్టీ మాత్రం ఓటర్లకు డబ్బులు ఇచ్చేది లేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. ప్రచారానికి ఎంతైన ఖర్చు చేయడానికి వెనుకాడని ఆ పార్టీ సభలు, సమావేశాలు నిర్వహించింది. కానీ నేరుగా ఓటర్లకు డబ్బులు ఇచ్చే ప్రసక్తే లేదని బరిలో ఉన్న అభ్యర్థులకు తేల్చిచెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఇలా ఒక్కో పార్టీ ఒక్కో విధానాన్ని అనుసరిస్తూ ముందుకెళ్తున్నాయి. నగదు పంపిణీ కాకుండా మద్యం అందించడానికి కూడా రాజకీయ పార్టీలు వెనుకాడటం లేదు. వివిధ సంఘాలకు ఏదో రూపేణా లబ్ధి చేకూరేలా అభ్యర్థులు సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆయా సంఘాలకు పార్టీలు సహాయ సహకారాలు అందించినట్లు తెలుస్తోంది. చివరి రోజు శనివారం ప్రచారంలో భాగంగా దాదాపు అన్నిపార్టీలు బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రచారానికి తెరవేశారు.

రాష్ట్రంలో ముగిసిన ఎన్నికల ప్రచారం

రాష్ట్రవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. గత నెల రోజులుగా సాగుతున్న ప్రచారానికి ఇవాళ బ్రేక్ పడింది. మైక్లు బంద్ అయ్యాయి. ఎన్నికలకు 48 గంటల ముందు సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగించాలన్న ఈసీ ఆదేశాల మేరకు, అన్ని రాజకీయ పార్టీలు ప్రచారం ముగించాయి. రాష్ట్రంలో 144 సెక్షన్ విధించారు. మే13న పోలింగ్ జరగనుంది. లోక్‌సభ ఎన్నికల్లో అన్ని స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పోటీ చేస్తున్నాయి. ప్రచార గడువు శనివారం సాయంత్రంతో ముగియడంతో స్థానికేతరులు జిల్లాల నుంచి వెళ్లిపోవాలని అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. తీవ్రవాద ప్రాబల్యమున్న 5 పార్లమెంట్ నియోజకవర్గాలలోని 14 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో సాయంత్రం 4 గంటలకే ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సిర్పూర్, ఆసిఫాబాద్ సెగ్మెంట్ పరిధిలో, పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, వరంగల్ నియోజకవర్గంలోని భూపాలపల్లి, మహబూబాబాద్ పరిధిలోని ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం, ఖమ్మం పరిధిలోని కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సాయంత్రం 4 గంటలకే ప్రచారనికి తెరపడింది. ప్రచారం ముగియగానే ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీలు సిద్ధమవుతుండటంతో ఎన్నికల కమిషన్ అప్రమత్తంగా ఉంటోంది. ప్రలోభాలు, హింసాత్మక ఘటనలపై చివరి 72 గంటలు నిఘా పెంచామని, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఇప్పటికే స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు, తప్పుడు ప్రచారంపై నిఘా కొనసాగుతోంది. అక్రమ మద్యం, డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. శనివారం సాయంత్రం 5 నుంచి ఈ నెల 13వ తేదీ సాయంత్రం 6గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో భారీగా చేరిక

అక్షర దర్బార్ న్యూస్, నర్సంపేట/దుగ్గొండి/నల్లబెల్లి/చెన్నారావుపేట : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం చెన్నారావుపేట పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డితో పాటు నర్సంపేట డివిజన్ లోని దుగ్గొండి, చెన్నారావుపేట, నల్లబెల్లి, నెక్కొండ మండలాల నుంచి వందలాది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ అక్రమాలకు పాల్పలేదని, నిత్యం ప్రజల కోసమే పాటుపడున్నానని అన్నారు. తూ వారి బాగోలేదు తన లక్ష్యంగా కృషి చేశానన్నారు తన జీవితకాలం ప్రజలకు సేవకుడిగానే ఉంటానని తెలిపారు. తన వ్యక్తిత్వంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, రామానంద్, కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, చిట్యాల తిరుపతిరెడ్డి, హరిబాబు, వేముల సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన నాయకులకు కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దొంతి

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన దాసరి మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను శనివారం పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంఘ పురుషోత్తం,వావిలాల వీరయ్య, బొద్దుల మొగిలి, దాసరి రవి, ఐలు మల్లక్క, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న కౌన్సిలర్ పూర్ణచారి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

కాంగ్రెస్ ను గెలిపించండి.. పరకాల అభివృద్ధికి తోడ్పడండి

మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

అక్షర దర్బార్, పరకాల : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, పరకాల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా సామాజికవేత్త, రాజకీయ విశ్లేషకులు కూరపాటి వెంకటనారాయణ, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సచ్చిపోయిందని, దానిని పూర్తిగా బొందపెట్టాలని ప్రజలు చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోదీ తెలంగాణను అవమానపరిచాడని, విభజన చట్టంలో ఉన్న హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. తెలంగాణకు ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైలు కోచ్ ఫ్యాక్టరీలను తీసుకొస్తానని ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నిధులు ఇవ్వకుండా వాటిని గుజరాత్ రాష్ట్రానికి మళ్లిస్తున్నాడని ఆరోపించారు.

మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ఒక హామీని కూడా నెరవేర్చలేదని, ప్రజలను అప్పుల ఊబిలో నెట్టిందని ఆరోపించారు. గుజరాతీల అభివృద్ధి కోసం పనిచేస్తున్న బీజేపీ ఓడిపోవడం ఖాయమని అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పరకాల అభివృద్ధికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న చల్లా ధర్మారెడ్డి దోచుకు తిన్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ పాడి కల్పన ప్రతాప్ రెడ్డి, నాయకులు దుబాసి వెంకటస్వామి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి : ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని భూపాలపల్లి నియోజక వర్గంలో ఎన్నికల విధులు నిర్వర్తించనున్న పోలీసులు, కేంద్ర బలగాలకు శనివారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈనెల 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుందని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సమస్యాత్మక కేంద్రాలు, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ బాబు, బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అజయ్, భూపాలపల్లి, చిట్యాల సీఐలు నరేష్ కుమార్, మల్లేష్, ఎలక్షన్ సెల్ ఇన్చార్జీ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బీ ఇన్ స్పెక్టర్ వసంత్ కుమార్, రిజర్వు ఇన్ స్పెక్టర్లు నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ నాయకులు

ఈవీఎం నమూనాలతో బీజేపీ విస్తృత ప్రచారం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో శనివారం బీజేపీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. ఈవీఎం నమూనాలతో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ కు మద్దతుగా విస్తృత ప్రచారం చేశారు. సుమారు 200 మంది కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు సంఘ పురుషోత్తం, నాగవెల్లి రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు, చందుపట్ల రమణారెడ్డి, పొట్లపల్లి సుధాకర్ రావు, రూరల్ అధ్యక్షుడు ముస్కే దేవేందర్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వెలిశెట్టి శారద, శక్తి కేంద్ర ఇన్చార్జీలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బీఆర్ఎస్ యూత్ పరకాల మండల అధ్యక్షుడు సనత్ కుమార్

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయిందని బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శాతరాసి సనత్ కుమార్ అన్నారు. శనివారం పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ ది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అరిగోస పెడుతోందని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఆగమైపోతామని హెచ్చరించారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రచారం చేస్తున్న సనత్ కుమార్

అరూరిని గెలిపించాలి

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

అక్షర దర్బార్, సంగెం: పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ విజయచందర్ రెడ్డి కోరారు. సంగెం మండలం గవిచర్ల గ్రామంలోని ఉపాధి కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బుట్టి కుమార స్వామి, కూస కర్ణాకర్, కీసర వీరయ్య ,భూక్య వెంకన్న, ఎల్ల గౌడ్ రంగరాజు కృష్ణ, ఎండి రహమతుల్లా, హనుమకొండ యాకూబ్,చిర్రా బాబు, చిర్ర శీను, కాగితాల సాయికుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న విజయచందర్ రెడ్డి

బీజేపీకి ఓటేద్దాం.. దేశ భవిష్యత్ ను కాపాడుదాం

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్

అక్షర దర్బార్, పరకాల : బీజేపీకి ఓటేసి, దేశ భవిష్యత్ ను కాపాడుకుందామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. దేశంలో విద్యా, వైద్యం, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా బీజేపీ ముందుకుపోతున్నదని అన్నారు. తెలంగాణకు టెక్స్ టైల్ పార్కుతో పాటు, గిరిజన యూనివర్సిటీ ఇచ్చిన పార్టీ బీజేపీ అని అన్నారు. నాలుగు వందేభారత్ రైళ్లు, మెట్రో రైల్ ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరించారని కొనియాడారు. దేశమే తన కుటుంబంగా భావించే ఏకైక ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ ను గెలిపించాలని కోరారు.

టిప్పర్ ఢీకొని ఇద్దరు మృతి

- మరో నలుగురికి తీవ్ర గాయాలు
- మంజూర్ నగర్ వద్ద ఘటన

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : టిప్పర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఏపీలోని విజయనగరం జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన గవర ముసలి నాయుడు (25), మహబూబ్ నగర్ జిల్లా నిజాంపూర్ గ్రామ వాసి వాకిటి సత్యనారాయణ సింగరేణి ఓపెన్ కాస్ట్ గనిలో కాంట్రాక్ట్ వర్కర్లుగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారు ఓటు వేసేందుకు స్వగ్రామం బయలు దేశారు. ఈక్రమంలో భూపాలపల్లి మంజూర్ నగర్ బస్టాప్ వద్ద బస్సు కోసం ఎదురు చూస్తుండగా అతివేగంతో వచ్చిన టిప్పర్ వారిని ఢీకొట్టి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

- సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషేధం
- స్థానికేతరులు నియోజకవర్గాన్ని వదిలివెళ్లాలి
- ఓటరు స్లిప్పులపై అభ్యర్థుల ఫొటోలు ఉండొద్దు
- జిల్లాల్లో 144 సెక్షన్ అమలు
- ముందురోజే పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు
- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

పోలింగ్ కు సర్వం సిద్ధం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి :

పోలింగ్ నిర్వహించడానికి ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశామని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఎన్నికల ప్రక్రియ వివిధ శాఖల ఉద్యోగులు కొనసాగిస్తున్నారు. ఎన్నికల్లో అత్యంత ప్రధాన ఘట్టమైన పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాము. శనివారం సాయంత్రం ప్రచారానికి తెరపడిందని ఆమె పేర్కొన్నారు. కలెక్టరేట్ లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలిసి శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రావీణ్య మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వివరించారు. ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈవీఎం కమిషనింగ్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు, పిఓ, ఓపిఓ వివరాలు, ఫిర్యాదులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ నిర్వహణ, సర్వీస్ ఓటర్స్, వీడియో కెమెరా, వెబ్ కాస్టింగ్, సిసి టీవీ, డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్స్ తదితర అంశాల వివరాలను ఆమె వెల్లడించారు. శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగిసిందని స్పష్టం చేశారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని చెప్పారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. స్థానికేతరులు పార్లమెంట్ నియోజకవర్గాన్ని వదిలి వెళ్లాలని సూచించారు. సోషల్ మీడియాలోనూ ప్రచారం చేయడానికి వీలులేదని, టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్వర్క్‌ల్లోనూ ప్రచారం నిషేదమని వివరించారు. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని చెప్పారు. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదని హెచ్చరించారు. పోలింగ్ స్టేషన్లలో మొబైల్స్ అనుమతి లేదని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకొని ప్రజాస్వామ్యం బలోపేతం చేయడానికి సహకరించాలని కోరారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. 18 ఏళ్లు దాటిన వారు ఓటు హక్కు పొందాలని, దానిని వినియోగించుకోవాలని సూచిస్తూ జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించినట్లు చెప్పారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కోసం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రతి అసంబ్లీ సెగ్మెంట్ లో దివ్యాంగ, మహిళ, మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తయిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా వచ్చే 48 గంటలు ఎఫ్ఎస్ టీ, ఎస్ఎస్ టీ, బృందాలతో పర్యవేక్షిస్తున్నామని, ప్రతి మండలానికి ఒక క్విక్ రెస్పాన్స్ టీం ను నియమించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 98.29శాతం ఓటర్లకు ఓటర్ స్లిప్స్ పంపిణీ చేసామని వివరించారు. ఓటు వేయడానికి 12 రకాల గుర్తింపు కార్డులు అనుమతి ఇస్తారని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు ముందు రోజే సిబ్బంది

ఈ నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఈ నెల 12న సాయంత్రానికే వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. 2126 మంది పీవోలు, 2126 మంది ఏపీవోలు, 4342 మంది ఓపీవోలకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నారని వివరించారు. పోలీసులు కూడా ఎన్నికల విధులకు రెడీగా ఉన్నారని, పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏఆర్వోలు తమ వద్దకు చేరిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారని చెప్పారు. వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించినవి ఎనుమాముల మార్కెట్ యార్డులో,స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, భూపాలపల్లి అసెంబ్లీ సెంటిమెంట్లకు సంబంధించినవి ఆయా సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ల నుండి ప్రణాళిక బద్ధంగా 12వ తేదీ మధ్యాహ్నం నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేలా పక్క చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సమస్యాత్మకమైన భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లో సాయంత్రం 4గంటలకే పోలింగ్ ముగుస్తుందన్నారు. పోలింగ్ అనంతరం ఏడు సెగ్మెంట్లలోని ఈవీఎంలను ఎనుమాములలో గోడౌన్ లలో భద్రపరచడం జరుగుతుందని వెల్లడించారు. ఈనెల 14వ తేదీన సాధారణ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో పరిశీలన చేయడం జరుగుతుందని, ఈనెల 14 నుండి గోడౌన్ నెంబర్ 18లో స్ట్రాంగ్ రూమును పోటీలో ఉన్న అభ్యర్థులు పరిశీలించుకోవచ్చని స్పష్టం చేశారు. ఎనుమాముల మార్కెట్ యార్డ్ గోడౌన్ లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబంధనలను, ఏఆర్ ఓల బాధ్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాల ఏర్పాటు, ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు , భద్రత చర్యలు, వీడియో గ్రఫీ, ఫైర్ సేఫ్టీ చర్యలు, తదితర విషయాల పై కలెక్టర్ వివరించారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇస్తున్నట్లు, కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలా ఉండాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు, వీడియోగ్రఫీ చేయడం, పటిష్ట భద్రత చర్యలు, తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశామన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ శ్రీనివాస్, డీపీఆర్వో ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న సీఎండీ

భూపాల్ పల్లి ఏరియాలో సింగరేణి సీఎండీ పర్యటన

అధికారులతో సమీక్షా సమావేశం

యంత్రాల పనితీరుపై ఆరా..

అక్షర దర్బార్, భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి సంస్థ సీఎండీ బలరాం భూపాలపల్లి ఏరియాలో శనివారం పర్యటించారు. మొదట ఆయా గనుల మేనేజర్లు, ఏజెంట్లతో భూగర్భ గనుల స్థితిగతులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కేటీకే ఓసీటు ఉపరితల గనిని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి బొగ్గు వెలికితీస్తున్న ప్రక్రియను, యంత్రాల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పెంచడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు. గైర్హాజర్ శాతాన్ని తగ్గించడానికి అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని కోరారు. సీఎండీ వెంట ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్, ఎస్వోటు జీఎం ఎస్.కవీంద్ర, కేటీకే ఓసీ టు ప్రాజెక్ట్ ఆఫీసర్ టి.వెంకట రామిరెడ్డి, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ రెడ్డి, డీజీఎం పర్సనల్ అజ్మీరా తుకారం తదితరులు ఉన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ

- హస్తం పార్టీకి ఓటమి తప్పదు
- కడియం ఎమ్మెల్యే కాకముందే కాంట్రాక్టర్
- బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్

హామీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

అక్షర దర్బార్, స్టేషన్ ఘనపూర్: హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడం లేదని వరంగల్ పార్లమెంటు స్థానం బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ఆరోపించారు. లోకసభ ఎన్నికల్లో హస్తం పార్టీకి ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. ప్రచారంలో చివరి రోజైన శనివారం తన స్వగ్రామం జనగామ జిల్లా జాఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అరూరికి ఘన స్వాగతం పలికారు. పార్టీలకు అతీతంగా అండగా ఉంటామని గ్రామస్తులు రమేష్ కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీపై విమర్శలు చేయడమంటే

రోడ్ షోలో మాట్లాడుతున్న అరూరి రమేష్

సూర్యుని మీద ఉమ్మి వేసినట్లేనని అన్నారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లే దమ్ములేక.. బీజేపీపై దుర్మార్గపు ప్రచారాన్ని కాంగ్రెస్ చేసిందని ధ్వజమెత్తారు. అమలుకు వీలుకాని హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, 66 హామీలు 420 పనులు చేస్తామని చెప్పి ఒక ఫ్రీ బస్సు తప్ప ఏమీ ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు కోతలు, పేలిపోతున్న ట్రాన్స్ ఫార్మర్లతో మళ్ళీ పాత కాంగ్రెస్ పార్టీ పాలనను గుర్తుచేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచినా తెలంగాణ ఆడబిడ్డలకు రూ.2500 భృతి రాలేదు, కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలతో పాటు, తులం బంగారం ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో కాలేజీ అమ్మాయికి స్కూటీ రాలేదు, నాలుగు వేల రూపాయల పెన్షన్ అందడం లేదని పేర్కొన్నారు. వికలాంగులకి పెన్షన్ ఊసే లేదన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేని రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా పేదలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానల్ లలో అబద్ధపు కథనాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పేదల కోసం పనిచేసే పార్టీ ఒక బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కి ఓటు వేస్తే ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే కాకముందే తాను కాంట్రాక్టర్ ను, తనను కాంట్రాక్టర్ చేసింది శ్రీహరి అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించమని డొక్కు స్కూటర్ వేసుకొని తన వద్దకు వచ్చి బతిమిలాడిన రోజుల్ని మర్చిపోయావా అని కడియంకు గుర్తుచేశారు. తనను వెన్నుపోటు పొడి వర్ధన్నపేటలో కాంగ్రెస్ గెలుపుకు కడియం కుట్ర చేశాడని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. కడియం నమ్మకద్రోహి అన్నారు. కడియం శ్రీహరిని ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా తిరస్కరించారని చెప్పారు.